**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**నిజామాబాద్ కామారెడ్డి**

ఆదివారం, మార్చి 1, 2026

పేజీలు:10




రమావత్ బూలి కుటుంబసభ్యులకు మెదక్‌లోని కేర్ ఆసుపత్రిలో ఎఫ్ఐఆర్ నమోదు(ఫైల్)

# భాదితుల ఇంటి వద్దే.. ఎఫ్ఐఆర్ నమోదు..

- ప్రభుత్వ పోలీస్ నూతన కార్యచరణ
- కాలయాపనకు ఇక సెలవు
- బాధితుల సౌకర్యార్థం ఫ్రెండ్లీ పోలీస్ విధానం
- ప్రజలకు మరింత చేరువ




నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి), ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి);
పోలీసింగ్ విధానంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతూ.. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు బాధితుల కేంద్రంగా సాగే విక్టిమ్ సెంట్రిక్ అప్రోచ్ అమలులో నాగిరెడ్డిపేట పోలీసులు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఎస్సై భార్గవ్ గౌడ్ ఆధ్వర్యంలో బాధితుల వద్దకే వెళ్లి ఫిర్యాదు నమోదు చేస్తున్నారు.బాధితులు వివిధ కారణాల వల్ల పోలీస్ స్టేషన్‌కు వచ్చి స్వయంగా ఫిర్యాదు ఇవ్వలేని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని,తెలంగాణ పోలీస్ శాఖ పౌర కేంద్రిత/బాధిత కేంద్రిత పోలీసింగ్ విధానంలో భాగంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం అందించే వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది.ఈ క్రమంలో నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రకుంట తండా

-మిగతా 2లో..



నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్‌గౌడ్

## గురుకులంలో ఘోరం...

- బాలికపై ఎలక్ట్రీషన్ లైంగిక వేధింపులు
- 14 రోజుల తర్వాత వెలుగులోకి ఘటన
- ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యం చేసిన పాఠశాల సిబ్బంది
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

2 లో




## రాష్ట్రంలో శాంతి భద్రతలు తుంగలో

- పేట్రేగుతున్న రాజకీయ గుండాలు
- రాష్ట్రంలో హోమ్ శాఖ ఎవరి చేతుల్లో ఉంది?
-- ఉంటే ఎవరు చెప్పు చేతల్లో ఉంది?
- దీనికి నిదర్శనమే కామారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయం పై దాడి ఘటన
- కాంగ్రెస్ గుండాల చేతుల్లో విచ్ఛిన్నమవుతున్న శాంతిభద్రతలు
- బిజెపి శాసనసభ ప్రతిపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయి. హోంశాఖ ఓవైసీ బ్రదర్స్ చేతిలో పెట్టారు అని బిజెపి ప్రతిపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. అలా అనడానికి ప్రత్యేక నిదర్శనం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కార్యాలయం పై జరిగిన దాడి నిదర్శనం అన్నాడు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బిజెపి ఎల్పీ సమావేశం నిర్వహించారు. అనంతరం బిజెపి శాసనసభ పక్షా నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడి చాలా నీచమైన చర్య అన్నాడు. ఈ ప్రజా పాలనలో ఎమ్మెల్యే కే ఇలాంటి పరిస్థితి ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గెలిచిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి సెక్యూరిటీ ఇవ్వకుండా కాంగ్రెస్ గుండాల హత్యాయత్నం చేయడం దారుణం అన్నారు. హత్యాయత్నానికి పాల్పడ్డ కాంగ్రెస్ గుండాలపై కేసులు నమోదు చేయకుండా బిజెపి కార్యకర్తలపై దాడి చేసిన

-మిగతా 2లో..

# బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

గ్రామానికి చెందిన రామావత్ భూలి అనే మహిళా ఒక వ్యక్తి దాడిలో గాయపడి,మెదక్ లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం పోలీసు అధికారుల దృష్టికి వచ్చింది. ఇట్టి విషయంపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై భార్గవ్ గౌడ్ సిబ్బందితో కలిసి తక్షణమే స్పందించి బాధితుడి వద్దకు చేరుకున్నారు. గాయాల కారణంగా బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితి ఉండటంతో, పోలీసు అధికారులు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని కలుసుకొని, అతనికి జరిగిన అన్యాయాన్ని వివరంగా అడిగి తెలుసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.అలాగే శుక్రవారం మండలంలోని బొల్లారం గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరగడంతో బాధితుడు 100 కు సమాచారం అందించడంతో బాధితుడి ఇంటివద్దకు వెళ్లి వివరాలు బాధితుడి వాంగ్మూలాన్ని అక్కడికక్కడే నమోదు చేసి,తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

అనంతరం కేసుపై దర్యాప్తు ప్రారంభించి, నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.అలాగే శనివారం తాండూర్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం హుండీని గుర్తుతెలియని దుండగులు నేలనుండి తొలిగించి హుండీలోని చిన్న రంధ్రం ద్వారా అందులో ఉన్న నగదు మొత్తం కాజేశారు.ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై భార్గవ్ గౌడ్ సిబ్బందితో ఆలయానికి వెళ్లి సందర్శించి అక్కడికక్కడే బాధితుడి పిర్యాదు తీసుకోని కేసు నమోదు చేశారు

**ప్రజల అత్యవసర పరిస్థితుల్లో సత్వర న్యాయం కోసం..**
**-నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్**

ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో న్యాయం కోసం తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదని,అవసరమైతే పోలీసులే బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తారని తెలిపారు.ముఖ్యంగా గాయపడిన వారు,ఆస్పత్రుల్లో



చికిత్స పొందుతున్న వారు, దొంగతనాలు,మహిళలు,పిల్లలపై నేరాలు, పోక్సో, బాల్యవివాహాలు, శారీరక దాడులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధకచట్టం వంటి కేసుల్లో పోలీసింగ్ ద్వారా తక్షణ న్యాయం అందించడమే తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు.నాగిరెడ్డిపేట పోలీస్ శాఖ ప్రజల భద్రత, రక్షణ,న్యాయం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,ఎవరైనా అన్యాయానికి గురైతే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

# గురుకులంలో ఘోరం...

మెండోరా: ఫిబ్రవరి/ 28 (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా మెండోర మండలం పోచంపాడు బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినుల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగించే ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాఠశాలలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్న స్థానికుడు నెహ్రూ విద్యుత్ మరమ్మత్తుల పేరుతో బాలికల హాస్టల్‌లోకి ప్రవేశించి విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి.

సుమారు 14 రోజుల క్రితం జరిగిన ఈ ఘటనను బాధిత విద్యార్థి తమ తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయులు, సిబ్బందికి ఫిర్యాదు చేశారు. అయితే బాధ్యతాయుతంగా స్పందించాల్సిన పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఘటన బయటపడటంలో ఆలస్యం జరిగినట్లు తెలుస్తోంది.

విషయం తెలుసుకున్న మెండోరా ఎస్సై సుహాసిని వెంటనే పాఠశాలను సందర్శించి బాధిత విద్యార్థిని తో మాట్లాడి వివరాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ఈ ఘటనపై తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాలికల గురుకుల పాఠశాలలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# కోటగిరి వైన్స్‌తో జనం బేజారు



**బోధన్ ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని వైన్స్ కార్యాలయం వల్ల జనం బేజారు అవుతున్నారని పలువురు చర్చలు చేసుకుంటున్నారు. వైన్స్ కార్యాలయం ఎదుట మద్యం ప్రియులు కొంతమంది హల్చల్ చేస్తున్నారని మద్యం తాగిన మత్తులో అక్కడే కూరుకుపోయి పడిపోతున్నారని, అంతేకాకుండా జనావాసాలు అదేవిధంగా రోడ్డు పక్కనే మలమూత్రాలు చేయటం వల్ల మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు పర్మిట్ రూము ఉదయం పూట సుమారు 7:30 నుంచి ఆ ప్రాంతంలో తెరిచి మద్యం అమ్మకాలు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మద్యం నిర్వాక్కులే గ్రామంలో అనేక చోట్ల ఉన్న బెల్టు షాపులకు ప్రత్యక్షంగా ,పరోక్షంగా కారకులు అవుతున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.



# రాష్ట్రంలో శాంతి భద్రతలు తుంగలో

హత్యాయత్నానికి పాల్పడ్డ కాంగ్రెస్ గుండాలపై కేసులు నమోదు చేయకుండా బిజెపి కార్యకర్తలపై దాడి చేసి అరెస్టు చేయడం కక్ష సాధింపు చర్యలో భాగమే అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గతితప్పయని బాన్సువాడ, నాగర్ కర్నూల్,నిర్మల్ ఘటనలే ఇందుకు నిదర్శనం అన్నాడు. రాష్ట్రంలో హోంశాఖ మంత్రి లేదని సీఎం దగ్గరే ఆ శాఖ ఉందని అన్నింటికీ సీఎం బాధ్యత వహించాలని డిమాండ్ చేశాడు.

బిజెపి ఎల్పీ సమావేశంలో తీర్మానాలు

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గృహంలో బిజెపి శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను చేయడం జరిగింది. కేంద్రం దేశ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని అందుకుగాను ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నాడు. రాష్ట్రంలో బిజెపి బలోపేతం అయ్యిందని మున్సిపల్, సర్పంచ్ ఎన్నికలు ఎందుకు నిదర్శనం అన్నారు. గతంతో పోలిస్తే బిజెపి ఓటు బ్యాంకు పెరిగిందని, 2028 లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పై దాడి ఘటన పై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు మాట్లాడుతూ..బిజెపి ఎమ్మెల్యేలను, బిజెపి ఎమ్మెల్సీలను, ఎక్కడికక్కడే నిర్బంధించడం జరిగిందన్నారు. గతంలో సాయంత్రం వరకు వదిలి పెట్టే వారని, ఇప్పుడు 48 గంటల పాటు నిర్బంధించడం శోచనీయమన్నారు. కేవలం ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం ప్రజలకు సమాధానం చెప్పే స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత లేకుండా పోయింది అన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వ పథకాలను పట్టాలెక్కించాల్సింది పోయి, ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా బాన్సువాడ ఘటనలో బిజెపి కార్యకర్తలను అరెస్టు చేయడం చాలా సిగ్గుచేటు వ్యవహారంగా పరిగణించారు. ఇకనైనా వ్యక్తిగత కక్షలో సాధింపు కాకుండా ప్రజారక్షణలో భాగమై పనిచేయాలని సీఎంకు చురకలంటించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, రామారావు పటేల్, పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, ఏవీయన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల పోలీసు సేవలకు ఘన వీడ్కోలు

**- పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా ఆరోగ్యంగా గడపాలి.**

**- శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర.**

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 28. (ప్రజాజ్యోతి)

పోలీసు వ్యవస్థలో దశాబ్దాల పాటు నిస్వార్థ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అధికారుల సేవలు వెలకట్టలేనివని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, కొనియాడారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై డి. శ్రీరామ్ మరియు కలెక్టర్ ఆఫీస్ ఎస్సై డి. ఉదయ్ శేకర్ ల పదవీ విరమణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ పదవీ విరమణ పొందుతున్న అధికారులను, వారి సతీమణులను శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ --

కుటుంబాలకు దూరంగా ఉంటూ, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమించడం గర్వకారణమని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో వీరి పాత్రను అభినందించారు.

కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై డి. శ్రీరామ్ మరియు ఎస్సై శ్రీ డి. ఉదయ్ శేకర్ లు 1989లో పోలీసు కానిస్టేబుల్స్‌గా తమ వృత్తి జీవితాన్ని ప్రారంభించి, సుమారు 37 ఏళ్ల పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో అత్యుత్తమ సేవలు అందించారు. వీరిద్దరి సుదీర్ఘ ప్రస్థానం నిబద్ధతతో కూడినదని, దశాబ్దాల పాటు ప్రజల రక్షణ కోసం వారు చేసిన కృషి వెలకట్టలేనిదని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా కొనియాడారు. పోలీసు విధుల్లో వారు గడించిన అపారమైన అనుభవం, వృత్తి పట్ల చూపిన అంకితభావం నేటి యువ పోలీసు అధికారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎస్పీ పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లోనూ ధైర్యంగా బాధ్యతలు నిర్వహించి, వ్యవస్థలో తమదైన ముద్ర వేసిన ఇలాంటి అధికారుల సేవలను శాఖ ఎల్లప్పుడూ స్మరించుకుంటుందని ఆయన అభినందించారు.

పదవీ విరమణ అనంతరం వీరు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో గడపాలని ఎస్పీ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ మధుసూదన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సంతోష్, కృష్ణ, పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య అధికారులకు సాదరంగా వీడ్కోలు పలికారు.



# మేరు కులస్తుల సమస్యల ను పరిష్కరించాలని డీఏఓకు వినతి పత్రం అందజేత

**బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

మేరు కులస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బాన్సువాడ మేరు సంఘం సభ్యులు శనివారం రోజున డి ఎ ఓ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాన్సువాడ మేరు సంఘం అధ్యక్షులు వి టూరి హనుమాన్లు మాట్లాడుతూ కులవృత్తి మీద ఆధారపడి జీవిస్తూన్న తమ కులస్తులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని కావున ప్రభుత్వ పరంగా వర్తించే ఫలాలను అందించి ఆదుకోవాలని కోరారు. మేర కులవృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ హాస్టల్లో మరియు తదితర ప్రభుత్వ శాఖల యూనిఫాం కుట్టించే పనిని మేరు కులస్తులకు మాత్రమే ఇప్పించాలని వారు కోరారు. నూతన టెక్నాలజీ తో వచ్చిన జూకి మిషన్లను సబ్సిడీతో అందించి ఆదుకోవాలని బీసీ కార్పొరేషన్ నుండి ప్రతి ఒక్క కార్మికునికి ఐదు నుండి 10 లక్షల రుణం నేరుగా ఇప్పించి 80% సబ్సిడీతో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మేరు సంఘం ఉపాధ్యక్షులు కొట్టు రు మహేష్. రుద్రంగి




వారి మహేందర్. జిల్లా ఉపాధ్యక్షులు సిలాంకోటి మహేష్. సభ్యులు కొట్టు రు సురేష్. నందు. సంతోష్.రాజు.తదితరులు పాల్గొన్నారు.

# నేడు మేయర్, చైర్ పర్సన్ కౌన్సిలర్లకు సన్మానం

## - కామారెడ్డి ముదిరాజ్ సంఘ భవనంలో ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు సన్మానం





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 28. (ప్రజాజ్యోతి)**

నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ లో పట్టణ ముదిరాజ్ సంఘ భవనంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు సన్మానం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు పున్న రాజేశ్వర్, ఇతర జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు, పట్టణ ముదిరాజ్ సంఘ నాయకులు తెలిపారు. ముదిరాజ్ భవనంలో విలేకరులతో రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడారు. నిజామాబాద్ మేయర్ గా నూతనంగా ఎన్నుకోబడిన ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లాలోని ఇతర కార్పొరేటర్, కౌన్సిలర్లకు ఆదివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి మున్సిపాలిటీలో ఏడుగురు ముదిరాజులు కౌన్సిలర్లు గా ఎన్నికయ్యారని, నిజామాబాద్ కార్పొరేటర్, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపాలిటీలకు చెందిన ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు కౌన్సిలర్ల కు సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి మున్సిపాలిటీల చరిత్రలో గతంలో ఎన్నడు ముదిరాజులు మేయర్, చైర్ పర్సన్ గా ఎన్నిక కాలేదని ఈసారి మున్సిపల్ ఎన్నికలలో పట్టణవాసులు ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు అవకాశం ఇచ్చారని, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు సన్మాన సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముదిరాజులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సన్మాన సభను విజయవంతం చేయాలని పున్న రాజేశ్వర్ ఇతర నాయకులు కోరారు. కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు భూపాల్ విజయానంద్, నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు కాళ్ల రాజమణి గణేష్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, పిట్ల వేణుగోపాల్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాళ్ల గంగరాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు దాదే బాలరాజు, పిల్లి మల్లేష్, చింతల రమేష్,
ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాసం పల్లి తండా అంగన్వాడి సెంటర్లో ఈసీసీఈ డే వైభవంగా నిర్వహణ

## -ఆటపాటలతో చిన్నారులలో నేర్చుకునే నైపుణ్యాల పెంపు

## - సర్పంచ్ భూక్య శ్రీనివాస్

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

క్యాసం పల్లి తండా: గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో శనివారం ఈసీసీఈ డే (ఎర్లీ చైల్డ్ కేర్డ ఎడ్యుకేషన్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారుల కార్యక్రమాలను పరిశీలించారు. అంగన్వాడి సెంటర్లో ప్రీ-స్కూల్ పిల్లలకు ఈసీసీఈ సిలబస్ ప్రకారం ఆటపాటలు, కథలు, గీతాలు, బొమ్మల ద్వారా బోధన అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, చిన్నారుల జీవితంలో తొలి ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని, ఈ దశలో అందించే విద్యే భవిష్యత్తుకు పునాది అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈసీసీఈ విధానాన్ని సమర్థంగా అమలు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన ప్రాథమిక విద్య అందించవచ్చని అన్నారు. ప్రతి నాలుగవ శనివారం అంగన్వాడి సెంటర్లో తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తూ పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యా అభివృద్ధిపై అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులు రంగుల బొమ్మలు, పాఠ్యపుస్తకాలు, ఆటవస్తువులతో నేర్చుకునే విధానాన్ని ప్రదర్శించారు. టీచర్లు పిల్లలతో పాటలు పాడిస్తూ, కథలు చెబుతూ, అక్షరాల పరిచయం, సంఖ్యల అవగాహన, రంగుల గుర్తింపు వంటి అంశాలను బోధించారు. పిల్లల చురుకుదనం, ఆనందభరిత వాతావరణం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ సంధ్య, వార్డు మెంబర్స్, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగరాణి, అంగన్వాడి టీచర్లు సుకన్య, కారోబర్ వి. మంగ్య, ఆయా రాధ, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. గర్భిణీలు మరియు బాలింతలకు సమతుల్య ఆహారం, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. పిల్లల ఎత్తు, బరువు నమోదు చేసి వారి ఆరోగ్య స్థితిని పరిశీలించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ కార్యకలాపాలు గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని ప్రశంసించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం గ్రామ ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

చివరగా అంగన్వాడి సిబ్బందిని సర్పంచ్ అభినందించి, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.




# పౌర హక్కుల సదస్సు



**రామారెడ్డి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రం మోషన్ పూర్ గ్రామంలో శనివారం పౌర హక్కుల అవగాహన సదస్సును తాసిల్దార్ ఉమలత సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూపౌర హక్కులు(సివిల్ రైట్స్) అనేవి ఒక దేశంలోని పౌరులందరికీ కుల, మత, వర్గ, లింగ వివక్ష లేకుండా రాజ్యాంగం కల్పించే ప్రాథమిక రక్షణలు. ఇవి వ్యక్తుల స్వేచ్ఛను గౌరవిస్తూ, ప్రభుత్వం లేదా ఇతరుల నుండి వేధింపులు లేకుండా గౌరవప్రదంగా జీవించడానికి ప్రజలలో అవగాహన కల్పించడానికి ఈ యొక్క సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికాంత్, గ్రామ జిపిఓ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**రామారెడ్డి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ ఎగ్జిబిట్స్ 18 వరకు ప్రదర్శించడం జరిగింది. ఇందులో బ్లడ్ గ్రూపింగ్ మరియు టెన్ డాన్ యొక్క పని విధానం, కాంతి పరిక్షేపన సిద్ధాంతాన్ని విద్యార్థులు ప్రయోగాత్మకంగా నిరూపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామారెడ్డి మండల విద్యాధికారి ఆనందరావు, రామారెడ్డి ప్రభుత్వ వైద్యాధికారి సురేష్,రామారెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్, పాల్వంచ ప్రధాన ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్, సైన్స్ ఉపాధ్యాయులు బాలకిషన్, గ్రామ ఉపసర్పంచ్, పాఠశాల విద్యా కమిటీ చైర్పర్సన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# చెక్కుల పంపిణీ

**రామారెడ్డి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో శనివారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు మండల తాసిల్దార్ ఉమలత, ఆర్ఐ రవికాంత్, జిపిఓ దుర్గాప్రసాద్, మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులు 21 మందికి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ నామాల రవి, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఇసనపల్లి సర్పంచ్ డోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ రమేష్, గొల్లపల్లి సర్పంచ్ కిషన్ యాదవ్, కన్నాపూర్ సర్పంచ్, మాజీ సర్పంచ్ లావణ్య మల్లేష్, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేట పీహెచ్‌సీలో అన్యమత ప్రచారం ఆరోపణలు

## -నివేదిక అనంతరం చర్యలు
## -జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్



**రాజంపేట ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్యమత ప్రచారం జరుగుతుందన్న ఆరోపణలపై జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్ విచారణ చేపట్టారు. శనివారం వెలువడిన వార్తల నేపథ్యంలో ఆయన స్వయంగా పీహెచ్‌సీని సందర్శించి మండల వైద్యాధికారి విజయ మహాలక్ష్మి మరియు వైద్య సిబ్బందితో చర్చించారు. పూర్తి విచారణ నివేదికను రీజినల్ డిప్యూటీ డైరెక్టర్, ఆయుష్ (వరంగల్) కార్యాలయానికి పంపించి, వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రుల్లో మత ప్రచారం చట్టరీత్యా నేరమని స్పష్టం చేస్తూ, ఇలాంటి ఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పీహెచ్‌సీలో అన్ని వైద్య సేవలు అందుబాటులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట మండలంలోని అన్ని గ్రామాలకు పీహెచ్‌సీ ద్వారా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఏఎన్‌సీ, వ్యాక్సినేషన్ సేవలు మరియు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మార్చి 4 నుంచి వందరోజుల హెల్త్ మిషన్ కార్యక్రమం ప్రారంభమవుతుందని వెల్లడించారు. హోమియోపతి వైద్యురాలు పద్మశ్రీపై ఫిర్యాదు హోమియోపతి వైద్యురాలు పద్మశ్రీపై బీజేపీ మరియు హిందూ వాహిని నాయకులు ఫిర్యాదు చేశారు. రోగుల వద్ద మత ప్రచారం నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవల నాణ్యతను కాపాడటంతో పాటు నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి స్పష్టం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**రాజంపేట ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు శనివారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్ల సమయంలో తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలు లాభపడుతున్నాయని తెలిపారు. లబ్ధిదారుల ఇళ్లకే స్వయంగా వెళ్లి చెక్కులను అందజేయడం ద్వారా ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోందని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకం నిజంగా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆశాజ్యోతి లాంటిదని, ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తున్నదని వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సల్మాన్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, మదనలాల్, సర్పంచ్ కీసరి కృష్ణ, ఉప సర్పంచ్ వెంకట్ గౌడ్, సీనియర్ నాయకులు శివయ్య, నర్సింలు, నారాయణ ప్రభాకర్, వార్డు సభ్యులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య, కార్యదర్శి శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు





**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

ఇస్రోజీవాడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా, పాఠశాల సిబ్బంది రంజిత, మౌనిక, జ్యోతి మరియు ఇతర ఉపాధ్యాయులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతమైంది. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు శాస్త్రవేత్తల చిత్రాలకు పుష్పాంజలి ఘటించి శాస్త్ర విజ్ఞాన ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలు ప్రదర్శించబడగా, అవి తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలను సులభంగా వివరిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ, “విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరం. చిన్ననాటి నుంచే విజ్ఞానంపై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతారు” అని తెలిపారు. పాఠశాల సిబ్బంది కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విజ్ఞానం ఆధారిత విద్యపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు ఈ విధమైన విద్యా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరుతూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

# బ్రహ్మోత్సవాలలో చివరి రోజు చక్రస్నానం: పోచారం





**బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని “తెలంగాణ తిరుమల దేవస్థానం” శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం చివరిరోజు సందర్భంగా మహాపూర్ణాహుతి అనంతరం శ్రీవారు పుష్కరీలో చక్రస్నానం కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి - పుష్ప దంపతులు పోచారం కలిసి చక్రస్నానం కార్యక్రమంలో పాల్గొన్న పోచారం శంభు రెడ్డి -ప్రేమల దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారిని పుష్కరీ లో చక్ర స్నానం అనంతరం పోచారం శ్రీనివాస రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పుష్కరీ లో స్నానం చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, భారీ ఎత్తున భక్తులు ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 28. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మార్చి 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# యువతిని మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి)

యువతిని పెళ్లి చేసుకుంటానాని చెప్పి నమ్మించి మోసగించిన ఓ వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... బీర్కూర్ మండలంలోని ఓ గ్రామా నికి చెందిన ఓ వ్యక్తి, అదే గ్రామానికి చెందిన యువతినీ వెంటపడుతూ వివాహం చేసుకుంటానని నమ్మించి ఆమెతో స్నేహంగా ఉన్నాడు. పెళ్లి చేసుకోవాలని సదరు యువతి, ఆమె తల్లిదండ్రులు కోరగా.. అతను తిరస్కరిస్తూ వచ్చాడు. తల్లిదండ్రులను చంపు తానని బెదిరించాడు. ఈ విషయం పై కొంత మంది నాయకులు పెద్ద మనుషులు కలిసి నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు . యువతకి న్యాయం జరగకపోవడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. యువతికి సంబంధించిన సామాజిక మాధ్యమ ఐడీ, పాస్వర్డ్‌ను తెలు సుకుని లాగిన్ అయి ఆమెను దూషిస్తూ పోస్టులు పెట్టాడు. సదరు యువతి పరువుకు నష్టం వాటిల్లిందని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ చిన్న మల్లారెడ్డిలో స్వయం పరిపాలన దినోత్సవం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

చిన్న మల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ చిన్న మల్లారెడ్డి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, క్రమశిక్షణ మరియు పరిపాలనా నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి, బుచ్చిరెడ్డి, రవి, ప్రభాకర్, సుశీల, ఉమారాణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు పాఠశాల ప్రార్థనతో పాటు స్వయం పరిపాలన దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యదర్శులు, తరగతి నాయకులు వంటి బాధ్యతలను స్వీకరించి ఒకరోజు పాటు పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. తరగతుల్లో పాఠాలు బోధించడం, హాజరు నమోదు చేయడం, క్రమశిక్షణ పాటించించడం వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించారు. విద్యార్థులు తమలోని నాయకత్వ గుణాలను చాటుతూ ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నారు. ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి మాట్లాడుతూ, "స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులు బాధ్యతలు స్వీకరించడం, సమన్వయం కలిగి పని చేయడం, నిర్ణయాలు తీసుకోవడం వంటి ముఖ్య నైపుణ్యాలను నేర్చుకుంటారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా, నాయకులుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో



ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అభినందిస్తూ, చదువుతో పాటు నాయకత్వం, సేవాభావం, సమాజపట్ల బాధ్యత వంటి విలువలను అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో ఉత్తమంగా బాధ్యతలు నిర్వర్తించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తూ ఇటువంటి విద్యా, విలువల ఆధారిత కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు.

# యువతి ఆత్మహత్య



**రామారెడ్డి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల పరిధిలోని సింగరాయ పల్లి గ్రామంలో శనివారం తెడ్డు అనిత( 22) శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఇంట్లో వ్యక్తిగత కారణాల వలన పాత ఇంటిలో దూలానికి చున్నితో ఉరి వేసుకొని చనిపోగా మృతురాలి మేనత్త తెడ్డు శామవ్వ (58) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి శవాన్ని మృతురాలి బంధువులకు అప్పగించడం జరిగింది. అని స్థానిక ఎస్ఐ పి.రాజశేఖర్ తెలిపారు.

# మద్దికుంట గ్రామానికి అంగన్వాడి సెంటర్ మంజూరు





**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

మద్దికుంట గ్రామానికి కొత్త అంగన్వాడి సెంటర్ మంజూరు కావడంతో గ్రామ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అంగన్వాడి సెంటర్‌కు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ నిర్మాణ స్థలంలో సంప్రదాయంగా ముగ్గు పోసి శు భారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, హౌసింగ్ ఏఈలు, అంగన్వాడి సీడీపీఓ పద్మ, సూపర్వైజర్ ఉమాదేవి, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ మహిళలు రంగురంగుల ముగ్గులు వేస్తూ, సాంప్రదాయ పద్ధతిలో శుభారంభం జరిపి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా సీడీపీఓ పద్మ మాట్లాడుతూ, "అంగన్వాడి సెంటర్ ద్వారా గర్భిణులు, బాలింతలు, 0–6 సంవత్సరాల పిల్లలకు పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, ప్రీ-స్కూల్ విద్య వంటి సేవలు అందించబడతాయి. గ్రామంలో పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుంది" అని తెలిపారు. సూపర్వైజర్ ఉమాదేవి మాట్లాడుతూ సెంటర్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి సేవలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో అంగన్వాడి సెంటర్ కీలకమైన భాగమని, పిల్లల భవిష్యత్తు బలంగా ఉండాలంటే ప్రాథమిక స్థాయిలోనే మంచి సేవలు అందాలి అని అన్నారు. ప్రభుత్వం మద్దికుంట గ్రామాన్ని గుర్తించి సెంటర్ మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.
హౌసింగ్ ఏఈలు నిర్మాణ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, అంగన్వాడి సెంటర్ త్వరగా నిర్మించి ప్రారంభించాలని కోరారు. చిన్నారుల విద్య, ఆరోగ్య పరిరక్షణలో ఇది ఒక కీలక ముందడుగుగా భావిస్తూ ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. గ్రామ ప్రజలు కలిసి గ్రామ అభివృద్ధి దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# నేడు గాంధారిలో లేంగీ హోలీ మహోత్సవం



**గాంధారి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో నేడు లేంగీ హోలీ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు బంజార యువజన నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ..బంజారా సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలిచే గేరియా గేరిని మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన తండా నాయక్‌లు, కార్బారులు, డావ్‌లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న ఉద్యోగులు, నవయువకులు మరియు బంజారా సోదర సోదరీమణులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు మనస్ఫూర్తిగా కోరారు. మన బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే ఈ మహోత్సవాన్ని అందరం కలిసి ఘనంగా జరుపుకుందామని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

# మెగా రక్తదాన శిబిరం

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్ పిలుపు

**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్, ఫిబ్రవరి 28**

బీర్కూరు మండల కేంద్రంలో మార్చి 1వ తేదీన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ తెలిపారు. ఈ శిబిరం సామాజిక బాధ్యతలో భాగంగా, అత్యవసర పరిస్థితుల్లో రక్తం కొరతను నివారించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా సీతలే రమేష్ మాట్లాడుతూ, "మన శరీరంలో ప్రవహించే రక్తం కేవలం మనకోసమే కాదు... అది మరొకరి గుండె మళ్లీ కొట్టుకునేలా చేసే శక్తి కలిగినదే. మనకు చిన్న సహాయం అనిపించే రక్తదానం, అవసరంలో ఉన్న వారికి కొత్త జీవితం, కొత్త ఆశను ఇస్తుంది" అని అన్నారు.
ప్రస్తుతం ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, గర్భిణీ స్త్రీల అత్యవసర పరిస్థితుల్లో రక్తం అత్యంత అవసరమవుతుందని, అలాంటి సందర్భాల్లో స్వచ్ఛంద రక్తదాతలే ప్రాణరక్షకులవుతారని తెలిపారు. మనం ప్రతి రోజూ బిజీ జీవితంలో ఉండవచ్చు; డబ్బు లేదా సమయం ఇవ్వలేకపోయినా, ఒక యూనిట్ రక్తదానం ద్వారా ఒక కుటుంబానికి చిరునవ్వు ఇవ్వగలమని ఆయన పేర్కొన్నారు

**"రక్తదానం మహాదానం**

ఎందుకంటే అది ప్రాణదానం" అని పేర్కొంటూ, యువత, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో పాల్గొనదలచిన వారు ఉదయం నుంచే హాజరై తమ పేరు నమోదు చేసుకుని రక్తదానం చేయవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతలే రమేష్ తెలిపారు.




# అంగన్వాడి సెంటర్లో ఈసీసీఈ నిర్వహణ

**రామారెడ్డి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో శనివారం ఈసీసీఈ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పిల్లలకి ఆట వస్తువులు తో ఆటలాడించడం, గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం మెనూ ప్రకారం లబ్ధిదారులకు అవగాహన కల్పించడంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ బండి ప్రవీణ్, అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి , టీచర్ సుజాత, హెల్పర్ లతా, లబ్ధిదారులు చిన్నపిల్లలు పాల్గొన్నారు.



## ధర్మరావుపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు





**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

ధర్మరావుపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత మరియు పరిశోధనా భావనను పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలను ఎంఈఓ యూసఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసఫ్ పాఠశాల ఆవరణలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిపారు. గ్రామ సర్పంచ్ ఉమర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు శాస్త్రవేత్తల చిత్రాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సైన్స్ ప్రదర్శనను ఏర్పాటు చేసి విద్యార్థులు స్వయంగా రూపొందించిన పలు శాస్త్రీయ నమూనాలను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, సౌరశక్తి వినియోగం, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ, స్మార్ట్ గ్రామ అభివృద్ధి, ఆరోగ్య పరిశుభ్రత వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రాజెక్టుల గురించి స్పష్టంగా వివరించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉమర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవడం అభినందనీయమని తెలిపారు. విజ్ఞానం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ప్రతిభ కనబరుస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే నిర్వహణ వెనుక ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావం, విశ్లేషణా దృక్పథం మరియు పరిశోధనాపరమైన ఆలోచనలను పెంపొందించడం అని వివరించారు. ప్రతి విద్యార్థి శాస్త్రాన్ని భయపడకుండా ఆసక్తిగా నేర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తూ శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహించడంలో తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీలు, శాస్త్ర సంబంధిత ప్రసంగాలు, విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ సైన్స్ డే వేడుకలు ధర్మరావుపేట గ్రామంలో విజ్ఞాన వాతావరణాన్ని నెలకొల్పాయి. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ముగిసిన నూతన సర్పంచుల అవగాహన సదస్సు



**గాంధారి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన అవగాహన సదస్సులు శనివారం తో ముగిశాయని అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నూతన సర్పంచులకు బాధ్యతలు, విధులు, గ్రామాభివృద్ధి ప్రణాళికలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు సర్పంచులకు శిక్షణ పత్రాలు అందజేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నిధుల వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని, గ్రామ స్థాయిలో నెలకొనే సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, నూతన సర్పంచులు పాల్గొన్నారు.

## నేరల్ తండాలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గాంధారి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తండాలో శనివారం హనుమాన్ మందిరం సమీపంలో ఎన్‌సీసీ సెంట్రల్ కేంద్రం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం కందులకు క్వింటాల్‌కు రూ. 8,000 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులకు న్యాయమైన ధర లభించేలా చేయడమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నేరుగా కేంద్రానికి పంటను తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బస్సి రవీందర్, గాంధారి సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్, ఉప సర్పంచ్ రాథోడ్ నెహ్రూ, మాజీ సర్పంచ్ జగ్మాల్, బంత్య, ధారవాత్ రవీందర్, జవారీ, సర్దార్, ధారవాత్ ప్రకాష్, కే బాలు తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ లో చిన్న మల్లారెడ్డి ఉపాధ్యాయుడికి 3 వ స్థానం

కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి

కామారెడ్డి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికై, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు ప్రవీణ్ కుమార్. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చిన్నమల్లారెడ్డిలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న ఆయన, తాజా శాస్త్రీయ అంశాలపై రూపొందించిన పరిశోధనా పత్రాన్ని సెమినార్‌లో సమర్పించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి హాజరైన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యావేత్తల సమక్షంలో నిర్వహించిన ఈ సెమినార్‌లో రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా వాటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడవ 3 వ స్థానంలో నిలిచి జిల్లా కు గర్వకారణం గా నిలిచారు. ఆయన ప్రతిభకు, పరిశోధనాత్మక ఆలోచనలకు జిల్లా విద్యాశాఖాధికారులు, సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, ప్రయోగాత్మక విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం అనే లక్ష్యంతో రూపొందించిన ఈ పేపర్‌కు నిపుణుల నుంచి మరియు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ సార్ గారి నుండి మంచి ప్రశంసలు లభించాయి. ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని బోధనతో అనుసంధానిస్తూ, రోజువారీ జీవితానికి ఉపయోగపడే శాస్త్రీయ భావనలను సరళంగా వివరించిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఇలాంటి ఉపాధ్యాయుల కృషి వల్లనే విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్‌లో మరిన్ని పరిశోధనలకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.

జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామ్ రెడ్డి మరియు సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాస్,రాజు,నజీయ మసరత్ లు పాల్గొన్నారు



## గొల్లపల్లి లో కళ్యాణలక్ష్మి చెక్కుపంపిణీ కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

గొల్లపల్లి గ్రామంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ కుమార్తెకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం చెక్కును ప్రస్తుత గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, ఎమ్మార్వో హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.

సర్పంచ్ కిషన్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు తమకు లభించే పథకాల గురించి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో గొల్లపల్లి గ్రామం ముందంజలో నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



## ప్రజాప్రతనిధులు ఐక్యంగా ముందుకెళ్లాలి

**గాంధారి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గండివేట్ గ్రామాన్ని రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్, ఉపసర్పంచ్ పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని మౌలిక వసతుల కల్పన, శుభ్రత, తాగునీరు, వీధిదీపాల వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# చిన్న మల్లారెడ్డి రైతు వేదికలో జీడీఎస్ సిబ్బందికి ఐపీపీబీ శిక్షణ

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**




కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలోని రైతు వేదికలో జీడీఎస్ (గ్రామీణ దాక్ సేవక్) తపాలా సిబ్బందికి ఐపీపీబీ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సంబంధిత ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో ఈ ట్రైనింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి పోస్టల్ ఇన్స్పెక్టర్ సుజిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కామారెడ్డి ఐపీపీబీ మేనేజర్ కవిత అభిమాన్యు శిక్షణను సమగ్రంగా నిర్వహించారు. జీడీఎస్ తపాలా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐపీపీబీ సేవలపై విస్తృత అవగాహన పొందారు.

కామారెడ్డి ఆర్ఎస్ఎస్ ఓ, దోమకొండ ఎస్ఓ, రాజంపేట ఎస్ఓ, బీబీపేట ఎస్ఓ, జంగంపల్లి ఎస్ఓ, బిక్నూర్ ఎస్ఓ పరిధిలోని తపాలా సిబ్బందికి ఈ శిక్షణ అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను ప్రజల గడపకు చేర్చే విధంగా డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ), మనీ ట్రాన్స్ఫర్, ఖాతా ప్రారంభ ప్రక్రియ, ఆధార్ ఆధారిత సేవలు, భద్రతా ప్రమాణాలు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ సుజిత్ మాట్లాడుతూ, "తపాలా శాఖ గ్రామీణ ప్రజలకు విశ్వసనీయ సేవలందించే సంస్థగా నిలిచింది. ఐపీపీబీ ద్వారా ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సేవలు చేరువవుతున్నాయి. జీడీఎస్ సిబ్బంది ఈ సేవలను సమర్థవంతంగా అందించి ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచాలి" అని పేర్కొన్నారు. ఐపీపీబీ మేనేజర్ కవిత అభిమాన్యు మాట్లాడుతూ, డిజిటల్ బ్యాంకింగ్ కాలంలో గ్రామీణ ప్రజలకు సులభమైన, భద్రమైన లావాదేవీలు అందించడంలో తపాలా సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సదుపాయాలను విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పోస్టల్ ఇన్స్పెక్టర్ సుజిత్ మేనేజర్ కవిత అభి మాన్యు మేల్ ఓవర్ సీల్

జీడీఎస్ తపాలా ఉద్యోగులు ఈ శిక్షణ ద్వారా తమ సేవలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం లభించిందని తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్ సేవలు మరింత విస్తరించాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అరైవ్ అలైవ్ భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం

**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**




రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరైవ్--ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు శనివారం నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాస్ రావు ప్రారంభించారు. ఈ కంటి వైద్య శిబిరం రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎల్లారెడ్డి డాక్టర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. అనంతరం అవసరమైన డ్రైవర్లకు కంటి అద్దాలను ఎల్లారెడ్డి డిఎస్పీ,సీఐ నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ గారు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని,వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం సహజమని,ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాలను నడిపే డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే బాధ్యత డ్రైవర్లపై ఉందని పేర్కొన్నారు. కంటి చూపు సమస్యలతో వాహనం నడపడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని,అందువల్ల డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు.

ఈ శిబిరం నిర్వహణకు సహకరించిన రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద హత్య కేసు ఛేదనం: 24 గంటల్లోనే నిందితుడి అరెస్ట్

## - భూ తగాదాలే కారణం: సోదరుడిపై కర్రతో దాడి చేసి హత్య
## - పోలీసుల వేగవంతమైన దర్యాప్తు: జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 28. (ప్రజాజ్యోతి)

బిచ్కుంద గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో జరిగిన మెరుగు సాయిలు (తండ్రి: సాయన్న) హత్య కేసును బిచ్కుంద పోలీసులు అత్యంత వేగంగా స్పందించి కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. మృతుడు సాయిలు మరియు అతని సొంత సోదరుడు మెరుగు నారాయణ మధ్య గత కొంతకాలంగా భూ తగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తేది 27.02.2026 నాడు రాత్రి జరిగిన ఘర్షణలో నారాయణ తన సోదరుడైన సాయిలుపై కర్రతో తలపై బలంగా దాడి చేయగా, తీవ్ర గాయాల కారణంగా సాయిలు మృతి చెందాడు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు బిచ్కుంద పోలీస్ స్టేషన్లో భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) చట్టం సెక్షన్ 103(1) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాన్సువాడ డిఎస్పీ విట్టల్ రెడ్డి పర్యవేక్షణలో, బిచ్కుంద సీఐ శ్రీ రవి, ఎస్ఐ గుండెల రాజు, మరియు పెద్ద కొడపగల్ ఎస్ఐ అరుణ్ ఇతర పోలీసు సిబ్బందితో కలిసి ప్రత్యేక దర్యాప్తు బృందంగా ఏర్పడి సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాలను సమగ్రంగా సేకరించారు. ఈ క్రమంలో నిందితుడు మెరుగు నారాయణను 24 గంటల్లోనే అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కర్రను మొదలగు కేసు తాలుకా వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. అత్యంత తక్కువ సమయంలో కేసును ఛేదించి నిందితుడిని పట్టుకున్న పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని కామారెడ్డి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# కన్న ఊరికి సేవ... ఆలయానికి ఎలక్ట్రికల్ నంగారా విరాళం





**గాంధారి ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

లింగంపేట్ మండలం కొండాపూర్ తాండకు చెందిన యువకుడు రామావత్ ప్రకాష్ నాయక్ తన స్వగ్రామంపై ఉన్న మమకారాన్ని చాటుకున్నాడు. "కన్నతల్లిని, కన్న ఊరును మరవరాదు" అనే సామెతను ఆచరణలో నిరూపిస్తూ గ్రామంలోని జై భవాని జై సేవాలాల్ మహారాజ్ ఆలయానికి ఎలక్ట్రికల్ నంగారా విరాళంగా అందజేశాడు. ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు, పండుగల సందర్భంగా ఈ ఎలక్ట్రికల్ నంగారా ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. యువకుడు చేసిన ఈ సేవాభావానికి గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్వగ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యంగా యువత ముందుకు రావడం అభినందనీయమని, రామావత్ ప్రకాష్ నాయక్ చేసిన ఈ సేవ గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు పేర్కొన్నారు.

# నాగిరెడ్డిపేట్ గ్రామంలో వెబ్ సిరీస్ షూటింగ్ సందడి

**- తిలకించడానికి భారీగా వస్తున్న జనాలు**



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి):**

గువ్వల చెరువు గాట్' వెబ్ సిరీస్ షూటింగ్ నాగిరెడ్డిపేట గ్రామంలో గత వారం రోజులుగా చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలోని బొల్లు నర్సింహా రెడ్డి స్వగృహంలో సినిమా షూటింగ్లో హీరో కిరణ్ అబ్బవరం,ఇతర సభ్యులు సన్నివేశాలను దర్శకుడు భరత్ కమ్మ చిత్రీకరించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ సుధీర్ ఈదర నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో షూటింగ్ జరగడంతో విక్షించడానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో వస్తున్నారు. హీరో కిరణ్ అబ్బవరం గ్రామాల్లో స్థానికులతో కలిసి శనివారం సాయంకాలం సందడి చేశారు. షూటింగ్ షెడ్యూల్ ప్రకారం వారం రోజులుగా షూటింగ్ కొనసాగిందని మరో 6 రోజులు షూటింగ్ ఉంటదని మేనేజర్ శ్యామ్ తెలిపారు. నటినటులు షూటింగ్ విరామంలో గ్రామంలోని అందాలను ఆస్వాదిస్తూ సరదాగా గడుపుతున్నారు. అనంతరం స్థానికులు,గ్రామస్థులు కిరణ్ అబ్బవరంతో సెల్ఫీలు దిగారు. సినిమా షూటింగ్ వల్ల గ్రామంలో కొత్త వాతావరణం నెలకొంది.



# క్యాసంపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీకి తక్షణ మరమ్మత్తులు

## రాత్రి -- పగలు తేడా లేకుండా ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచ్ అడపా శ్యామ్ ముందంజ

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్‌లో ఏర్పడిన లీకేజీ సమస్యను గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టించారు. గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైపులైన్ లీకేజీ కారణంగా కొంతమేర నీటి వృథా జరగడంతో పాటు సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయి. విషయం తెలుసుకున్న వెంటనే సర్పంచ్ అడపా శ్యామ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సాంకేతిక సిబ్బందితో చర్చించి వెంటనే మరమ్మత్తు పనులు ప్రారంభించారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా పనులు కొనసాగించి లీకేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ "ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తున్న సర్పంచ్ అడపా శ్యామ్ సేవలు అభినందనీయం" అని ప్రశంసించారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ అడపా శ్యామ్ నాయకత్వంలో క్యాసంపల్లి గ్రామం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# గొల్లపల్లి లో కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

గొల్లపల్లి గ్రామంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ కుమార్తెకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం చెక్కును ప్రస్తుత గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, ఎమ్మార్వో హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.

సర్పంచ్ కిషన్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు తమకు లభించే పథకాల గురించి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ



పథకాల అమలులో గొల్లపల్లి గ్రామం ముందంజలో నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఉగ్రవాయిలో డ్రైనేజీ పైప్‌లైన్ మరమ్మత్తులు

## - సర్పంచ్ మహేష్ గౌడ్ పనులు ప్రారంభం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కీలక చర్యలు చేపట్టారు. గ్రామంలో తరచుగా ఎదురవుతున్న మురుగు నీటి నిల్వ సమస్యలను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ పైప్‌లైన్ మరమ్మత్తు పనులను గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామంలోని పలు వీధుల్లో పాత పైప్‌లైన్లు దెబ్బతినడంతో మురుగు నీరు రోడ్లపైకి రావడం, దుర్వాసన వ్యాప్తి చెందడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని గ్రామ ప్రజలు ఇటీవల గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సర్పంచ్ మహేష్ గౌడ్ తక్షణ చర్యలు చేపట్టి, సంబంధిత సిబ్బందితో కలిసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పనులను పరిశీలించిన సర్పంచ్ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్యం మా ప్రథమ కర్తవ్యం. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం ద్వారా గ్రామం పరిశుభ్రంగా ఉంటుంది" అని పేర్కొన్నారు.

గ్రామ ప్రజలు సర్పంచ్ చేపట్టిన ఈ చర్యలను అభినందిస్తూ, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. పైప్‌లైన్ మరమ్మత్తులు పూర్తయ్యాక గ్రామంలో మురుగు నీటి సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని అధికారులు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందిస్తున్నాయి.



# సైనిక్ స్కూల్‌లో స్ప్రింగ్ ఫీల్డ్ సత్తా..




**గాంధారి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి )**

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్‌రోడ్ వద్ద ఉన్న స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో విశిష్ట ప్రతిభ చాటారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో పాఠశాలకు చెందిన 7 మంది విద్యార్థులు క్వాలిఫై అయినట్లు పాఠశాల డైరెక్టర్ గోపాల్ రెడ్డి,డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి,ప్రిన్సిపాల్ వీరభద్రప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో అమలు చేస్తున్న ప్రత్యేక శిక్షణా విధానం, క్రమబద్ధమైన కోచింగ్, నిత్యం నిర్వహించిన మాక్ పరీక్షలు ఈ విజయానికి దారితీశాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ సైనిక్ స్కూల్ ప్రవేశానికి ప్రత్యేక ట్రైనింగ్ ఇవ్వడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని వివరించారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సత్తా చాటడం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక అకడమిక్ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సైనిక్ స్కూల్‌లో ప్రవేశం సాధించిన విద్యార్థులకు పాఠశాల తరఫున ఘన సన్మానం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విజయం సాధించిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాలపై ప్రశంసలు కురిపించారు.

## చంద్రాయన్ పల్లి గ్రామ పాఠశాలలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించిన గ్రామ సర్పంచ్ రఘు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 28**

ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై సందీప్ హాజరై విద్యార్థులకు చట్టాలపై రోడ్డు భద్రతపై సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ అరటి రఘు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉప సర్పంచ్ సంజీవ్ గౌడ్ కూడా విద్యా ప్రాముఖ్యతను వివరించారు విద్యా కమిటీ చైర్మన్ నర్సవ్వ పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాస్ కార్యక్రమానికి వచ్చిన అధితులకు కృతజ్ఞతలు తెలిపారు పాఠశాల సిబ్బంది విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# రెండు నెలల పసికందుని చంపిన వారిని శిక్షించాలి..

## ఐల్లమ్మ వద్ద నిరసన...
## ఐలమ్మ, అంబేద్కర్ లకు వినతి పత్రం...




**కోటగిరి ప్రజా జ్యోతి**

కోటగిరి మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహనికి పూలమాలవేసి నివాళు లర్పించి వినతి పత్రాన్ని అందజేస్తూ రజక జాతి ముద్దుబిడ్డకు న్యాయం జరగాలంటూ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు,తెలంగాణ తెలంగాణ కోసం పోరాటం చేసి తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించి తెలంగాణను తెచ్చి పెట్టిన వీర వనిత వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ కు వారి బాధను విన్నపించుకుంటూ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఐలమ్మ విగ్రహం నుండి కోటగిరి బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ కు వినతి పత్రాని అందించి బస్టాండ్లో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల అధ్యక్షులు ప్యాట్ల పెంటయ్య, కోటగిరి గ్రామ ఉపాధ్యక్షుడు రుద్రడం శీను మాట్లాడుతూ.. కుమ్మెర గ్రామం మల్లన్న జాతరలో బీసీ రజక కుటుంబానికి చెందిన గణేష్ మౌనికల రెండు నెలల పసికందును అదే గ్రామానికి చెందిన మహమ్మారి దుర్మార్గుడు శ్రీనివాస్ రెడ్డి వారి అనుచరులు వసికందు అని కూడా చూడకుండా ఆ పాపను కాలితో తన్ని చంపడం ఎంతో బాధాకరమన్నారు అలాంటి వ్యక్తిని అక్కడి పోలీసులు నేటి వరకు శిక్షించకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు ఇకనైనా పోలీసులు నిద్ర నుండి మేలుకొని రెడ్డిల అహంకారం అనగా తొక్కాలని ఆ కేసుకు కారకులైన వ్యక్తులను వెంటనే శిక్షించి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు అలాగే వారి కుటుంబానికి 25 లక్షల ఎక్స్రేషియా, కుటుంబంలోని ఓ వ్యక్తికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ నికి కోరారు.లేని పక్షంలో మండలాల జరిగిన ఈ ధర్నా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ ఉపాధ్యక్షుడు సంగం రమేష్ ఉమ్మడి మండలాల రజక సంఘం నాయకులు, సంగం నారాయణ, దోమలేడికి రమేష్, సుంకిని రాజారాం,తుకారాం, మేత్రి సత్య నారాయణ, గజేందర్ నాగరాజు నాగరాజు గంగాధర్ తదితరులు పాలుగోన్నారు. మాట్లాడుతూ... నగర్ కర్నూలు జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన సంఘటన పై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు.కుల వివక్షలో భాగంగా రెండు నెలల పసికందును కాలితో తన్ని చంపిన వ్యక్తిని వెంటనే చెర్య తీసుకోవాలని వారు పేర్కొన్నారు.లెని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా, రస్తా రోకొ జరుగుతుంది వారు హెచ్చరించారు.అలాగే ఆ కుటుంబానికి 25 లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేయాలని వారు డిమాండ్ చేశారు.

# దూపల్లి లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

**రెంజల్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్) :**

రెంజల్ మండల కేంద్రంలోని దూపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం సర్పంచ్ దనూరి నర్సవ్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటిచెప్పుతూ పలు శాస్త్రీయ నమూనాలు వినూత్న ప్రయోగాలను ప్రదర్శించారు.

ఇంత చిన్న వయసులోనే విద్యార్థులు గొప్ప గొప్ప శాస్త్రీయ ప్రయోగాలు చేయడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొనిజాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టిన గ్రామ సర్పంచ్. చట్టం రెంజల్ : రెంజల్ మండలం ధూపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దనూరి నరసవ్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు స్వయం స్ఫూర్తితో వివిధ రకాలుగా తయారు చేసిన ప్రయోగాలను పాఠశాలలో ప్రదర్శించడం పట్ల గ్రామ సర్పంచ్ ధనూరి నరసవ్వ విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ



కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాణి, పాఠశాల చైర్మన్ గంగమణి, వీడిసి అధ్యక్షులు బాబన్న, మాజీ విడిసి అధ్యక్షులు లింగన్న యాదవ్, ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, పిఆర్టియు మండల అధ్యక్షులు టి. సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు ప్రభాకర్, మయూరి, వార్డు సభ్యులు రఘుపతి లక్ష్మయ్య, దనూరి అజయ్, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, కృష్ణ, రాజేశ్వర్, రాధ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ప్రొఫెషనల్ లీగల్ టెక్నిక్స్‌పై తెలంగాణ యూనివర్సిటీ లా కాలేజీలో వర్క్‌షాప్

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 28 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా ఆధ్వర్యంలో “ప్రొఫెషనల్ లీగల్ టెక్నిక్స్ ఫ్రొం ట్రయల్ కోర్ట్స్ టు కాన్స్టిట్యూషనల్ కోర్ట్స్” అనే అంశంపై శనివారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు. న్యాయ విద్యార్థులకు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగకరంగా నిలిచింది.కీనోట్ స్పీకర్‌గా సుప్రీంకోర్టు మరియు హైకోర్టు అడ్వకేట్ శ్రీ రామ జయప్రకాష్ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ దేశానికి వెన్నెముక వంటిదని పేర్కొన్నారు. న్యాయ విద్యార్థులు లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన పుస్తకాలను విస్తృతంగా అధ్యయనం చేసి తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. న్యాయంపై పట్టు, వృత్తిపరమైన నైపుణ్యం ఉన్నప్పుడే సమాజంలో న్యాయానికి విలువ పెరుగుతుందని తెలిపారు.ట్రయల్ కోర్టుల నుంచి రాజ్యాంగ కోర్టుల వరకు న్యాయ ప్రక్రియలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, వాదన విధానాలు, కేసుల సిద్ధత వంటి అంశాలపై ఆయన సమగ్రంగా వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి మార్గనిర్దేశనం చేశారు.



ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డాక్టర్ జెట్లింగ్ ఎల్లోస, కో-కన్వీనర్‌గా డాక్టర్ ప్రసన్న రాణి, డాక్టర్ బి. స్రవంతి వ్యవహరించారు. భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరై వర్క్‌షాప్‌ను విజయవంతం చేశారు.



**ఇందల్వాయి మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్న మండల ఉపాధ్యక్షులు వాసు**





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 28**

ఇందల్వాయి మండల కేంద్రంలో టైలర్స్ డే సందర్భంగా దర్జీలు ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని దర్జీలు ఒకే చోట చేరి పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ దర్జీల వృత్తి సమాజానికి ఎంతో అవసరమని కష్టపడి పని చేసి ఈ వృత్తి నిపుణులు సామాజిక సేవలో కూడా ముందు ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు భవిష్యత్తులో సంఘ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యక్షులు వాసు.మాట్లాడుతూ దర్జీలు అందరూ ఏకంగా ఒక తడకూడదు ఎంతో అభినందనీయమని వాసు అన్నారు. ఈ వేడుకల్లో మండలానికి చెందిన దర్జీలు సంఘ సభ్యులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఉత్సాభరిత వాతావరణంలో మూసింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె స్వామి. ఉపాధ్యక్షులు కె.వాసు. ప్రధాన కార్యదర్శి డి కొండా బాలకిషన్. డి కొండ కృష్ణ. డి కొండ శివ. కే రమేష్. కే అరుణ. కే లక్ష్మి. వెన్నవారు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

**నూతన సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ముగింపు**



**మెండోరా: ఫిబ్రవరి /28 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామ అభివృద్ధి, పంచాయతీ పాలన, ప్రభుత్వ పథకాల అమలు విధానాలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెండోరా మండల సర్పంచులు బుట్టడి ప్రమోద్, వేల్పూర్ శ్రీనివాస్, బద్రి శ్రీనివాస్, బాబా, రవి నాయక్, నూత్ పల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**తల్లిని చంపిన కసాయి కొడుకు**

**కోటగిరి ప్రజా జ్యోతి**



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని బ్రాహ్మణ గల్లికి చెందిన పద్మశాలి మానాజీ అనే వ్యక్తి 45 సంవత్సరాలు మద్యానికి మానిసై మద్యం మత్తులో కల్లు సీసాతో దాడి చేసి తన తల్లి అయినా పద్మశాలి భూమవ్వ పెన్షన్ డబ్బులు ఇవ్వలేదని ఆమెపై కోపం పెంచుకున్నాడు. ఇల్లు అమ్మేద్దామని తరచూ గొడవపడేవాడు, కల్లు సీసాతో తలపై కొట్టి మరియు రోకలి కర్రతో రెండు మూడు సార్లు తలపై కొట్టగా ఆమె చనిపోయింది. తర్వాత ఎవరూ లేని సమయంలో , మళ్లీ తల దగ్గర పెట్టిన దీపం నూనెను ఆమె ఒంటి మీద పోసి నిప్పంటించగా ఆమె మెడ భాగము దగ్గర కొద్దిగా రెండు కాళ్లు మోకాలు వరకు కాలిపోయినవి అని ఎస్ఐ సునీల్ తెలిపారు. ఫిర్యాది పద్మశాలి మాధవ భర్త సాయిలు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచ పటంలో నిలిపింది సి.వి. రామన్

## సి.వి. రామన్ స్ఫూర్తితో విజ్ఞాన శాస్త్ర పురోగతికి కృషి చేయాలి




నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 28 (ప్రజా జ్యోతి)

శాస్త్రీయ ఆలోచనలే సమాజ పురోగతికి పునాది అని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ తొలి నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న సర్ సి.వి. రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమిత వనరులు, సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ అచంచలమైన జిజ్ఞాస, కృషి, పరిశోధనా తపనతో 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన మహానుభావుడు సర్ సి.వి. రామన్ అని కొనియాడారు. 1930లో నోబెల్ బహుమతి అందుకుని భారత శాస్త్ర ప్రతిభను ప్రపంచానికి చాటారని






తెలిపారు. ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో విద్యార్థులు సృజనాత్మక ఆలోచన, ప్రయోగాత్మక అభ్యాసం, విశ్లేషణాత్మక దృష్టిని అలవరచుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం పెరిగినప్పుడే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం సైన్స్ ప్రదర్శనలు, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్, పోస్టర్ తయారీ, క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్ లకు రెండవ విడత శిక్షణ పూర్తి... ఎంపీఓ రాజేష్





ధర్పల్లి: ఫిబ్రవరి /28 (ప్రజాజ్యోతి)

ధర్పల్లి మండలంలోని ధర్పల్లి, రామడుగు, హొన్నజీపేట్ మూడు గ్రామా పంచాయతిల వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చేధించినట్లు అవుతుందని కొత్తగా ఎన్నికైన వార్డ్ మెంబర్లకు వారి విధి విధానాలు ఏంటో ఎలా సమస్యను పరిష్కరించాలో వారికి వివరంగా శిక్షణ తరగతులు రెండు విడతలుగా విభజించి నిర్వహించారు దాంట్లో భాగంగా నేటితో ధర్పల్లి మండలంలో 22 గ్రామ పంచాయతిలకు రెండు విడతలుగా శిక్షకులచే శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పొందిన వార్డు సభ్యులు గ్రామ స్వరాజ్యం దిశగా ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎదగడానికి మా ప్రయత్నం మేము చేస్తామని వార్డ్ మెంబర్లు అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు మెంబర్లకు ధృవీకరణ పత్రాలను యం పి ఓ రాజేష్ అందించారు. ఈ కార్యక్రమంలో ట్రేనర్లు బాలకృష్ణ, నరేష్, నాగేష్, రాధిక తదితరు లు పాల్గొన్నారు

# పోలీస్-జ్యూడిషియల్ జట్ల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

## జ్యూడిషియల్ జట్టు విజయం

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 28 (ప్రజా జ్యోతి)

ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జన్కంపేట్ వద్ద గల పోలీస్ శిక్షణ కేంద్రం సి టి సి పరేడ్ గ్రౌండ్లో శనివారం పోలీస్ టీం మరియు జ్యూడిషియల్ టీంల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా నిర్వహించారు. ఇరు విభాగాల సిబ్బంది క్రీడాస్ఫూర్తితో పాల్గొని మ్యాచ్‌ను ఆసక్తికరంగా మార్చారు. మొదట టాస్ గెలిచిన పోలీస్ జట్టు బ్యాటింగ్‌ను ఎంచుకుని నిర్ణీత 12 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 128 పరుగులు సాధించింది. పోలీస్ జట్టు తరపున రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్ అద్భుతంగా ఆడి 59 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. లక్ష్య ఛేదనకు దిగిన జ్యూడిషియల్ జట్టు కేవలం 11.4 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి 129 పరుగులు చేసి విజయం సాధించింది. ఉదయ కృష్ణ అద్భుత బౌలింగ్‌తో 3 ఓవర్లు వేసి మూడు వికెట్లు తీశారు. మొత్తం మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జడ్జి శ్రీమతి భారత లక్ష్మి విజేత జట్టుకు ట్రోఫీ అందజేసి, రన్నరప్ జట్టుకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో కీలకమని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయని తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ విభాగ సభ్యులు తమ బిజీ విధుల మధ్య సమయం కేటాయించి క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పరస్పర సౌహార్దాన్ని పెంపొందించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



కోర్టులో విధులు సక్రమంగా నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి జిల్లా జడ్జి చేతుల మీదుగా క్యాష్ రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి. సాయి చైతన్య, ఐపీఎస్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్, 1వ ఎ.డి.జె హరీష్, ×ఎవ ఎ.డి.జె దుర్గా ప్రసాద్, 1వ ఎ.డి.ఎమ్ శ్రీమతి కుష్బూ, అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రాజేశ్వర్, దయాకర్ గౌడ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో సమావేశం.



రెంజల్, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండలం లోని సాటాపూర్ గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ లచ్చేవార్ సుహాసినినితిన్ ఆధ్వర్యంలో పలు తీర్మానాలపై పాలకవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసినినితిన్ మాట్లాడుతూ గ్రామంలోని కాలనీలవారీగా సమస్యలు, వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా తాగునీటి సమస్య నివారణకు రెండు బోర్లు వేయించాలని, గ్రామంలో వీధి దీపాలను పునరుద్ధించాలని, సంతలో పేరుకుపోయిన సమస్యలను సత్వరమే పరిష్కారం చేపట్టాలని పాలకవర్గ సభ్యుల సమావేశంలో తీర్మానలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏకార్ పాషా, వార్డు సభ్యులు విజయలక్ష్మి, సుంకరి లక్ష్మి, దెబ్బడ రాజు, గంగాధర్,సాయమ్మ,ఆసియా బేగం, సహిద్, షాబిద్, అశోక్,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, జూనియర్ అసిస్టెంట్ గిరి, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయ పీజీ, ఇంటిగ్రేటెడ్ పరీక్షలు కొనసాగుతున్నాయి

## ఆర్మూర్ కేంద్రంలో ఇద్దరు మాల్‌ప్రాక్టీస్‌గా గుర్తింపు

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 28 (ప్రజా జ్యోతి) తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని పీజీ (ఎం.ఏ., ఎం.ఎస్‌సి., ఎం.కామ్., ఎం.బి.ఏ., ఎం.సి.ఏ.) మరియు 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ రెగ్యులర్ కోర్సుల మొదటి సెమిస్టర్, 7వ సెమిస్టర్ పరీక్షలు జిల్లాలోని వివిధ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలు: గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ (ఏ) గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, గవర్నమెంట్ ఆర్ట్స్ ෬ సైన్స్ కాలేజ్ (ఏ) గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, ఎస్.ఆర్.ఎన్.కె గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్( ఏ) యూనివర్సిటీ కాలేజ్, యూనివర్సిటీ కాలేజ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్.

శనివారం మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు మొత్తం 1,905 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 1,813 మంది హాజరై, 90 మంది గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. ఆర్మూర్‌లోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కేంద్రంలో ఇద్దరు (02) విద్యార్థులను మాల్‌ప్రాక్టీస్ కేసులో గుర్తించినట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ వెల్లడించారు. సంబంధిత విద్యార్థులపై విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరీక్షలు సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు విశ్వవిద్యాలయ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

